నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం డిసెంబర్ 10, 2024 www.navatelangana.com

రూ.3.5 కోట్ల విలువ చేసే ఎండు గంజాయి ధ్వంసం



నవతెలంగాణ-కంఠేశ్వర్

రూ.3.5 కోట్ల విలువ చేసే ఎండు గంజాయిని ధ్వంసం చేసినట్లు నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయ అధికారులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు సోమవారం రూ.3.5 కోట్ల విలువైన.. 1007.02 కేజీల ఎండు గంజాయి, 35 కేజీల గంజాయి చాక్లెట్లు, 7 కేజీల డయాజెపామ్, 8 కేజీల అల్ప్రాజోలం, 2 గంజాయి మొక్కలను జక్రాన్‌పల్లి మండలం పడకల్‌లోని ఎంఎస్ మెడికేర్ సర్వీసెస్‌లో ధ్వంసం చేసినట్టు తెలిపారు. నిజామాబాద్, బోదన్, ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఓలు సిబ్బంది ధ్వంసం కార్యక్రమంలో పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తాజా మాజీ సర్పంచుల అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్


అరెస్టయిన తాజా మాజీ సర్పంచ్‌లు

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తాజా మాజీ సర్పంచ్‌ల చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా మండలంలోని పలువురు మాజీలను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో అంకాపూర్ కిశోర్‌రెడ్డి, అలూర్ మోహన్ రెడ్డి, దేగం గంగారెడ్డి, గగుపాల్లి ప్రదీప్, రాంపూర్ దయానంద్, మచ్చేర్ల గంజి నర్సయ్య, ఖానాపూర్ సింగిరెడ్డి మోహన్, మిర్ధపల్లి మధు వర్మ, ఇస్సపల్లి రాజు ఉన్నారు.

ప్రతిపక్షంలో హామీ.. అధికారంలో విస్మరణ

- తమను రెగ్యూలర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన
- హామీ ఇచ్చి విస్మరించడం పట్ల మండిపాటు
- సమ్మెలో భాగంగా మూడో రోజుకు చేరిన రిలే దీక్ష

నవతెలంగాణ-కామారెడ్డి

విద్యాశాఖ అభివృద్ధిలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తుంటారు. రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాతపరీక్ష ద్వారా ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న కమిటీ ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులకు రాత పరీక్ష నిర్వహించి ఉద్యోగంలోకి తీసుకున్నా.. ఇప్పటికీ కనీస వేతనాలకు, ఉద్యోగ భద్రతకు దూరంగా ఉన్నారు. విద్యాశాఖలో ఏ పనులు కావాలన్నా వీరే కీలకంగా వ్యవహరిస్తున్నా.. వారి జాబ్‌కే గ్యారెంటీ లేకుండా పోయింది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అధికారంలోకి రాగానే రెగ్యూలర్ చేసి కనీస వేతనం అమలు చేసి సమస్యలు పరిష్కరి స్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా.. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైనా ఇప్పటి వరకు తమ గోడు పట్టించుకోలేదని వాపోతు న్నారు. దీంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె బాట బట్టారు. ఇరు జిల్లా కేంద్రాల్లో రిలే దీక్షలు చేపట్టగా.. సోమవారంతో మూడో రోజుకు చేరుకున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 19,600 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉండగా, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 762 మంది ఉన్నారు. వీరి వేతనాలు ఒక్కొక్కరికి ఒక్కొక్క రకంగా ఉన్నాయి. అతి తక్కువగా పేటీఐలకు 11వేల రూపాయలు మాత్రమే వేతనం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2005 సంవత్సరంలో కేజీబీవీ పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఇందులో ప్రారంభం 5500 వేతనాలతో ఉద్యోగులు విధులు నిర్వహించారు. కేజీబీవీలలో ప్రస్తుతం టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు కలిపి 574 మంది విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2016లో అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలను ఏర్పాటు చేశారు. విద్యాశాఖకు సంబంధించి పలు విభాగాల్లో వీరు కిలకంగా పని చేస్తున్నారు. అలాంటి వీరిని ప్రభుత్వం చిన్న చూపు చూడడం వారికి వస్తున్న వేతనాలు సరిపోక పోవడం దీంతో వారు గత మూడు రోజుల నుండి సమ్మె బాట పట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు.



రిలే దీక్షల్లో కూర్చున్న సర్వశిక్ష ఉద్యోగులు

డిమాండ్‌లు పరిష్కరించే వరకూ పోరులో

తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా, ఆరోగ్య బీమ సౌకర్యం కల్పించాలని, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెన్ఫిట్స్ కింద 25 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ విద్యా శాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని, పిటిఐలకు 12 నెలల వేతనంతో రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఎస్-ఎస్ఏ ఉద్యోగులందరికీ ఫ్రీ ఎంగేజ్ విధానాన్ని తొలగించాలని తదితర డిమాండ్లతో వారు సమ్మె బాట పట్టారు. మూడు రోజులుగా నిరసన చేపడుతున్నా.. ప్రభుత్వం ఇప్పటి వరకు తమ సమస్యలను పట్టించుకోవడంలేదని వాపోయారు. నేటి నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నట్టు తెలిపారు. దీంతో విద్యాశాఖలో పనులు స్తంభించి పోయే అవకాశాలు ఉన్నాయి.

హామీ ఇచ్చి మరిచిన ప్రభుత్వం

ప్రస్తుతమున్న డిమాండ్లతోటే సమగ్ర శిక్ష ఉద్యోగులు గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో నిరసన కార్యక్రమాలు కొనసాగించారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లాలో తేదీ 13-9-2023న అప్పటి పిసిసి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి వీరి ధర్నా పాయింట్ వద్దకు వచ్చి వారి నిరసనకు మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్ర శిక్ష ఉద్యోగులను సచివాలయానికి పిలిచి డిమాండ్లను నెరవేర్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి సంవత్సరం గడిచిపోతున్నా.. తమ గోడును ఇంకా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

పీటీఐ పేరు ఒకేషనల్ టీచర్‌గా మార్చాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి – వి. సంపత్



సమగ్ర శిక్ష ఉద్యోగులలో అతి తక్కువ వేతనం వచ్చేది పీటీఐలకే. మాకు వేతనాలు పెంచుతూ రీ ఎంగేజ్ విధానం తొలగించి, పిటిఐ పేరు ఒకేషనల్ టీచర్‌గా మార్చి రెగ్యులర్ చేయాలి.

సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

సమగ్ర శిక్ష సంఘం జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ



సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలి. మేము విద్యాశాఖలో సమగ్ర శిక్షలో అంకితభావంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులాం. భావితరానికి బంగారు బాటలు వేసేది మేమే. అయినప్పటికీ మా పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికాదు.

మహిళా ఉద్యోగులకు 180 వెటర్నరీ లీవ్స్ ఇవ్వాలి

కె. వాసంతి జిల్లా మహిళా అధ్యక్షురాలు



మహిళలకు పెద్దపీట వేస్తున్నామని చెప్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు 180 రోజులు మెటర్నీ లీవ్స్ ఇవ్వాలి. జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు కల్పించాలి. ప్రభుత్వానికి మా సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు విన్నవించిన అప్పటి ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు నిరవధిక సమ్మె చేయడానికి నిశ్చయించుకున్నాం.



పైప్‌లైన్ మరమ్మతులు చేపడుతున్న పంచాయతీ సిబ్బంది.. చదునుగా మారిన ప్రదేశం

నీటిబుంగకు మరమ్మతులు

నవతెలంగాణ స్పందన

- నవతెలంగాణ కథనానికి స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని చండేగావ్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో నీటి ట్యాంకరు కింది అడుగు భాగంలో బుంగపడి వాటర్ లీకేజ్‌తో నీటి గుంత ఏర్పడి ట్యాంక్‌కు ప్రమాదం నెలకొంది. ఈ విషయమై నవతెలంగాణలో ఆదివారం కథనం ప్రచురించడంతో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నయూమ్ స్పందించారు. పైప్ వేసి మరమ్మతులు చేయించి జీపీ ఆధ్వర్యంలో బుంగను మూసివేయించి మట్టితో కప్పి వేసి కొత్త పైప్ లైన్‌ను ఏర్పాటు చేశారు. బురద, బుంగ, నీటి లీకేజీ లేకుండా మట్టితో కప్పి పూడ్చి వేశారు. ఇలా చేయడం వల్ల పాఠశాల ఆవరణలోని విద్యార్థులకు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ విశాలంగా మారింది. నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనంతో సమస్య తీరిందని స్థానికులు పేర్కొన్నారు. నవతెలంగాణకు, అధికారులకు జీపీ సెక్రటరీ వికాస్‌రెడ్డి, స్కూల్ హెచ్ఎం మౌనక కృతజ్ఞతలు తెలిపారు.

ఆశాల నేటి చలో హైదరాబాద్‌కు ఆటంకాలు కల్పించొద్దు

- మా బతుకు పోరాటం ప్రభుత్వంతో.. అధికారులతో కాదు
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాల వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆశాల నేటి(మంగళవారం) చలో హైదరాబాద్‌కు అధికారులు ఆటంకం కల్పించవద్దని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు కోరారు. తమ బతుకు పోరాటం ప్రభుత్వంతో అని, అధికారులతో కాదని, కావున తమను బెదిరించవద్దని, వేధింపులకు పాల్పడొద్దని కోరారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు, డీఎంఅండ్‌హెచ్‌వోకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల ఫిక్స్ వేతనం 18000 అమలు చేయాలని, కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీకై నేడు చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్నా లెప్రసీ, పల్స్ పోలియో టీ బి కంటి వెలుగు డబ్బులు వెంటనే చెల్లించాలని పారీతోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఆశాలకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుకన్య, లలిత, శోభ, గంగామణి, రేణుక, బాలమణి, రమ, సంగీత, రేవతి, సాహెరా, రాధా, రేణుక, పాల్గొన్నారు.

మల్బరీ సాగుపై దృష్టిసారించాలి

- పట్టుపురుగుల పెంపకంతో 20 ఏండ్ల వరకు ఆదాయం
- ప్రాంతీయ పట్టు పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్


మాట్లాడుతున్న ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్ర శాస్త్రవేత్త డా.వినోద్‌కుమార్

నవతెలంగాణ-భిక్కనూర్

మల్బరీ సాగు వైపు దృష్టి పెట్టాలని ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్ అన్నారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో బిక్కనూరు మండలం జంగంపల్లి రైతు వేదికలో సోమవారం కొత్త రైతులకు మల్బరీ, పట్టుపురుగుల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మల్బరీ సాగు చేస్తే 20 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రతినెల లక్ష ఇరవై వేల రూపాయల ఆదాయం వస్తుందని చెప్పారు. మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెంట్రల్ సిల్క్ బోర్డు సాంకేతిక అధికారి రాఘవేంద్రరావు మాట్లాడుతూ మల్బరీ సాగులో వంగడాల ప్రాముఖ్యతను తెలిపారు. నాణ్యమైన మల్బరీ ఆకు తయారు చేసే విధానాన్ని వివరించారు.

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి జ్యోతి మాట్లాడారు. రైతులు పంటల మార్పిడి పద్ధతిని అవలంబించాలని తెలిపారు. మల్బరీ సాగుపై రైతులు ఆసక్తి పెంచుకునే విధంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సాంకేతిక సహాయకులతో గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీని వినియోగించు కోవాలని కోరారు. మల్బరీ సాగులో అధిక దిగుబడి సాధించిన రైతు హర్షాద్ ను ఈ సందర్భంగా శాస్త్రవేత్త సన్మానించారు. సమావేశంలో జిల్లా సెరికల్చర్ అధికారి ఐలయ్య, రాజయ్య, సాంకేతిక సహాయకుడు నాగేందర్ రావు, ఉమ్మడి జిల్లా రైతులు బుచ్చిరెడ్డి, హర్షద్, ఏఈఓ లిఖిల్ రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

నిబంధనలు విస్మరించిన పలు హోటల్ యజమానులకు జైలుశిక్ష

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచిన పలు దాబా హోటళ్లపై కేసు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ సోమవారం తెలిపారు. రాత్రి సమయంలో పరిమితి సమయానికి మించి తెరిచి ఉంచిన బైపాస్ సమీపంలోని జై కిసాన్ దాబా, చాందిని దాబా, సాత్పూల్ వద్ద గల స్ప్రింగ్ బేకరి, హోటల్, అన్సార్ హోటల్ యజమానులకు సెకండ్ క్లాస్ న్యాయమూర్తి 2 రోజుల జైలు శిక్ష విధించినట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు. ప్రతి హోటల్, దుకాణాల వ్యాపారులు నిబంధనల మేరకు రాత్రి 10.30 వరకు మూసి వేయాలని సీఐ సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి



ఆర్మూర్‌లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు
- పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా
- కొత్తగా పెన్షన్‌లు, రేషన్ కార్డులు, ఇండ్లు ఇచ్చింది లేదని విమర్శ
- ఆర్మూర్, ఆలూర్‌లో తహసీల్ కార్యాలయాల ఎదుట కొనసాగిన నిరసన



నిజామాబాద్‌లో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్/ఆలూర్

ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సంవత్సరం పూర్తయినా సందర్భంగా సంవత్సరం విజయోత్సవ సభలను నిర్వహిస్తు న్నారని, ఇచ్చిన హామీలను, ప్రజా సమస్యలను పరిష్కరించటంలో గత ప్రభుత్వానికి ఈనాటి ప్రభుత్వానికి ఏమి తేడా లేదని ఆయన విమర్శించారు. అనేక సంవత్సరా లుగా ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం అర్హులైన పేదలు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ వారి కల నేటికి నెరవేరలేదని తెలిపారు. పలుమార్లు దరఖాస్తులు పెట్టుకున్నా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది తప్ప అర్హులైన వారికి పెన్షన్లను మంజూరు చేయడం లేదని, రేషన్ కార్డుల కొరకు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నా. ప్రభుత్వం హామీలు ఇస్తుందే తప్పా.. అందేజేయడం లేదని వాయి దాలు వేస్తూ వస్తుందని అన్నారు. పట్టణంలో ఉంటున్న నిరుపేదలకు ఉపాధి అవకాశాలు లేక అత్యంత నిరుపేదలు దయనీయమైన జీవితాలు గడుపుతు న్నారని వారికి ఉపాధి హామీ పథకాన్ని అమలు జరపాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా గత ఆరు నెలల క్రితం అంగన్వాడి రంగంలో పనిచేసిన టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ ప్రకటించి వారికి ఇస్తామన్నా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను, పెన్షన్ను ఇవ్వకపోవడంతో చాలా మంది కార్మికులు వృద్ధాప్యంలో అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు పెన్షన్ పెంచుతామని మహిళలకు నెలకు రెండున్నర వేల రూపాయలు చెల్లిస్తామని, ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ అవి ఏవి అమలు చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం సంబరాలతో సరిపెట్టు కోకుండా అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర నాయ కులు నరసయ్య, రాములు, కృష్ణ, దినేష్, హైమావతి, సరోజ, పుష్పలత, భూలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : ఆర్మూర్‌లోని పట్టణ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తొగటి భువనేశ్వర్, సభ్యులు కుల్దీప్ శర్మ, ఓంకార్, కళ్ళు బాయ్, గంగామణి, వెంకటనారాయణ, సాజిద్ ఖాన్, గణేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు మండల కేంద్రంలో

ఆలూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సాయిలు, గంగాధర్, లావణ్య, అర్చన, మహేష్, భారతి పాల్గొన్నారు.



ఆలూర్‌లో నిరసన చేపట్టి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మా భూమిని మాకు ఇప్పించండి

- రాజంపేట మండలం బసంపల్లి గ్రామ దళితుల ఆవేదన

నవతెలంగాణ-కామారెడ్డి (రాజంపేట్)



తమ భూములను రెడ్డి సామాజికవర్గానికి చెందిన పలువురు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, తమ భూములను అధికారులు, ఎమ్మెల్యేలు తమకు ఇప్పించాలని రాజంపేట మండలం బసనపల్లి గ్రామానికి చెందిన దళితుల ప్రభుత్వాధికారులను కోరుతున్నారు. సోమవారం పహాణి కాపీల ప్రదర్శనతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బసన్నపల్లి గ్రామానికి చెందిన దళితులు మాట్లాడుతూ తమ భూమిని అదే గ్రామానికి చెందిన పలువురు రాజంపేట గ్రామ శివారులో గలస సర్వేనెంబర్ 577లో 11 ఎకరాల 4 గుంటల భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆరోపించారు. 1978-1979 సంవత్సరాల నుండి మా తాత ముత్తాతల పేర్ల పైన ఉండేదని 2014-2015 సంవత్సరంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు ఆరోపించారు. అధికారులు, ఎమ్మెల్యేలు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళితులు వేముల మహేందర్, వేముల గంగారం, వేముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- నిజామాబాద్‌లో 95, కామారెడ్డిలో 68 వినతులు
- సత్వరమే పరిష్కరించాలని అధికారుల ఆదేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి


నిజామాబాద్‌లో వినతులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను అదనపు కలెక్టర్‌తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కామారెడ్డిలో ప్రజావాణికి 68 ఫిర్యాదులు

కామారెడ్డి : కామారెడ్డి కలెక్టర్ సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 68 ఫిర్యాదులు వచ్చినట్లు రెవెన్యూ కలెక్టర్ విక్టర్ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని సూచించామన్నారు. ఇందులో రెవెన్యూ శాఖకు 28, వ్యవసాయ శాఖకు 7, సివిల్ సప్లై ఒకటి, ఉపాధి హామీ కార్యాలయానికి రెండు, జిల్లా విద్యాశాఖకు మూడు, జిల్లా పంచాయతీ శాఖకు 10, డబల్ బెడ్రూంలో కోసం ఆరు, మునిసిపల్ శాఖకు 4, డిఆర్‌డిఓకు రెండు, అటవీశాఖ, ఎస్సీ డెవలప్మెంట్, ఎస్పీ కార్యాలయం, మార్క్‌ఫెడ్ తదితర కార్యాలయాలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చినట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ- మోపాల్/మాక్లూర్

మాజీ సర్పంచుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌ను ముట్టడికి పిలుపునివ్వడంతో మండలంలోని బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఇందూరు సిద్ధార్థ, ముత్యం రెడ్డి, సాయి రెడ్డి, భూషణ్, గంగాధర్‌ను అరెస్టు చేశారు.



మోపాల్‌లో..

మాక్లూర్: పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలంటూ హైదరాబాద్‌లో జరిగే ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులను అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సోదరుడు బైండ్ల ప్రశాంత్, ఉపాధ్యక్షుడి ఎన్నికైన కళ్యాణ్ కర్ దినేష్‌లు పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోల వెంకటేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సర్మే నవీన్, తెడ్డు రాజు లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతలను యువతకు చేరువ చేసి యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులు చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు చేస్తున్న విద్యా ఉద్యోగ కల్పనపై విస్తృత ప్రచారం చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు . ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కంఠేశ్వర్ :తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతిరోజు దేశ అభివృద్ధి కోసం దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి సోనియాగాంధీ అని అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు అమరవీరుల త్యాగాలను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నుడా చైర్మన్ కేశవేణు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణురాజ్, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా ఫిషర్ మ్యాన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర మైనారిటీ అధ్యక్షులు ఎజాజ్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ స్వరాష్ట్ర కలను సాకారం చేసిన తల్లి సోనియాగాంధీకి యావత్ తెలంగాణ రాష్ట్రం ఏడాది కింద జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రుణం తీర్చుకున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫిషర్ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్, కంటెస్టెంట్ కార్పొరేటర్, సాయిలు, మాజీ పార్లమెంటరీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పంచరెడ్డి చరణ్, జగడం సుమన్, శివ, ఉపాధ్యక్షులు సాయికిరణ్, పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా డిచ్ పల్లి మండలంలో యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో 32 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. యూత్ కాంగ్రెస్ డిచ్ పల్లి మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు.

జక్రాన్‌పల్లి :కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు.

మోపాల్ :తానకుర్తిలో మాజీ సర్పంచ్ జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.


కంఠేశ్వర్ :కేక్ కట్ చేస్తున్న నాయకులు


ఏర్గట్లలో..

ముప్కాల్:మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రయివేటు ఆసుపత్రిలో రోగులకు అరటి పండ్లను పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, సుంకరి రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనుష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ:మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మోర్తాడ్ :మండల కేంద్రంలో రచ్చ నిలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మండల అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ భూమన్న, తదితరులు పాల్గొన్నారు

ఏర్గట్ల:మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరెడ్డి కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

భీంగల్ రూరల్ :భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో డిసిసి డెలికేట్ కుంట రమేష్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, కౌన్సిలర్ సిహెచ్ గంగాధర్, నాయకులు, పాల్గొన్నారు.

బాల్కొండ :అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ పట్టణాధ్యక్షుడు సంజీవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తౌటు అరవింద్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, కిసాన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మ పెట్టకపోవడం అవమానించనట్లే

- బలిదేవత తెలంగాణ తల్లి ఎట్లయింది..?
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తెలంగాణ విగ్రహం మార్పులో తెలంగాణ అస్తిత్వం, తెలంగాణకి ప్రతీక అయిన బతుకమ్మ పెట్టకపోవడం తెలంగాణను అవమానించినట్లే ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తెలంగాణ బలి దేవత సోనియమ్మ అని నేడు ఆమె జన్మది నాన్ని తెలంగాణ తల్లి ఉత్సవాలుగా జరుపడాన్ని పూర్తిగా వ్యతిరేకస్తున్నామని అన్నారు. సోనియా జన్మదినం రోజున తెలంగాణ తల్లి ఉత్సవాలు జరిపితే తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులను అవమానించినట్టని అన్నారు. నిజాంనిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపకపోవడంపై ఉన్న మతలబ్ ఎందో ముఖ్యమంత్రి రేవంత్ సమాధానం చెప్పాలన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు తీర్చాలని పట్టణంలో ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు 4016 జీవనభృతి అందించాలని సిపిఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎం. ముత్తన్న అన్నారు. సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని అన్నారు. బీడీ కంపెనీలో నెలలో కేవలం 5 నుండి 7 రోజులు మాత్రమే పని ఇస్తున్నాయని, దీని వలన బీడీ కార్మికులు కుటుంబాలు గడువక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ తరపున నాయకులు ఎండి నజీర్, తూర్పాటి శ్రీనివాస్, లావణ్య, లక్ష్మి, మంజుల, రిషిత, మానస పాల్గొన్నారు.

పచ్చబొట్టు కవితా సంకలనం ఆవిష్కరణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాకు చెందిన కవులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఘనపురం దేవేందర్, జి నరసింహస్వామి, తిరుమల శ్రీనివాస్ ఆర్య, నరాల సుధాకర్ కలిసి రూపొందించిన పచ్చబొట్టు కవితా సంకలనాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు, ప్రఖ్యాత కవి డాక్టర్ నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్య సభలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన నందిని సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ నరసింహస్వామి కవిత్వంలో గాఢత, పద చిత్రాలు, ఘనపురం దేవేందర్ కవిత్వంలో ఉత్సాహం, ప్రాసంగికత, నరాల సుధాకర్ కవిత్వంలో విలక్షణ ఇతివృత్తం, తిరుమల శ్రీనివాస్ ఆర్య కవిత్వంలో క్లుప్తత లక్షణాలు కాగా డాక్టర్ నాళేశ్వరం శంకరం కవిత్వంలో ఈ అంశాలన్నీ కనిపిస్తాయని విశ్లేషించారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ పచ్చబొట్టు కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో నేటి నిజం సంపాదకులు బైస దేవిదాస్, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి.శంకర్, మెదక్ జిల్లా అధ్యక్షురాలు ఎం.కవిత, జిడి రమేశ్ పాల్గొన్నారు.

డిమాండ్లను పరిష్కరించాలి

3వరోజు సమగ్ర శిక్షన ఉద్యోగుల రిలే నిరసన దీక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజు తెలిపారు. సోమవారం రిలే నిరసన దీక్ష 3వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అశ్రఫ్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, ప్రధాన కార్యదర్శి భూపేందర్, కోశాధికారి ప్రసాద్, మహిళ అధ్యక్షురాలు గంగామణి, పెద్ద సంఖ్యలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ వచనాలయం సంయుక్త కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని బాపూజీ వచనాలయం పాలకవర్గ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ ఏఎస్ సాంబయ్యను సన్మానించారు. సోమవారం నగరంలోని శబ్దతరంగిని సంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు శేర్ల దయానంద్ సాంబయ్యకు భగవద్గీత అందించి సన్మానించారు.

వేంపల్లిలో అన్నదానం

నవతెలంగాణ-ముప్కాల్


అన్నదానంలో పాల్గొన్న గ్రామస్తులు

మండలం లోని వేంపల్లి గ్రామంలో స్థానిక మున్నూరు కాపు (తెలువారి పంథా) సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజు ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ.. గ్రామంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమంను చేపట్టారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలి

ఎంపీడీవోలకు కార్యదర్శుల వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుండి కార్యదర్శులకు మినహాయింపు ఇవ్వాలని, పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. సోమవారం డిచ్‌పల్లి, ఇందల్ వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజ్ కాంత్ రావులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్, సర్వేలు డిజిటల్ కార్డులు, కులగణన, ఆర్థిక సర్వే, ఎస్ఆర్ఎస్, ఇందిరమ్మ గృహ నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక మొదలైన వాటి నిర్వాహణకు సన్నాహాలు చేస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో విధి నిర్వాహణలో అనేక సమస్యలు ఎదు ర్కొంటు ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీల్లో నిధుల సమస్యలతో పాటు తీవ్రమైన పనిభారం పడుతోందన్నారు. శాఖకు సంబంధం లేని పనులు, సర్వేలు చేయిస్తుందని వాపోయారు. సమస్యల పరిష్కారానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రకటన విడుదల చేసి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా ఏడాది సేవా కాలం పూర్తయినందున 24.02.2010 (ప్రొబేషన్ పీరియడ్) డిక్లేర్ చేస్తూ జీఓ విడుదల చేయాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నాలుగు సంవత్సరాల కాలం పూర్తి చేసుకుని గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ పొందిన వారికి సర్వీసు కాలం పరిగణిస్తూ జీఓ జారీ చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల పొరుగు సేవల నియామకం (ఔట్సోర్సింగ్) విధానం రద్దు చేస్తూ ప్రస్తుతం ఓపీఎస్‌లుగా పని చేస్తున్న వారిని నియామకం పొందిన నాటి నుంచి సర్వీసుగా పరిగణిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మారుస్తూ వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని తెలిపారు. క్రీడ కోటాలో ఎంపికైన 98 మంది జేపీఎస్ లను తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకుని వారి సర్వీసుని క్రమబద్ధీకరించాలన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన ఆరంభం నుంచి ప్రభుత్వం ద్వారా నిధుల విడుదల లేక వచ్చే అరకొర జీతం నుంచి పంచాయతీ నిర్వాహణ ఖర్చులు చేస్తున్నామని, అప్పులు చేస్తున్నామని వాపోయారు. పెండింగ్ బిల్లులు ఆందోలన నిధులు వెంటనే విడుదల చేయాలని, లేకుంటే పంచాయతీల నిర్వాహణ చేయలేమని తెలిపారు. గ్రామ పంచాయితీలను ఏగ్రేడ్, బీ గ్రేడ్‌లుగా నిర్ధారించి గ్రేడ్ ఏ సెక్రెటరీలకు సూపరిడెంట్ స్కేలు, బీ సెక్రటరీలకు సీనియర్ అసిస్టెంట్ స్కేలు ఇవ్వాలని, గ్రేడ్‌ల వారీగా జిల్లాల్లో సీనియారిటీ జాబితా రూపొందించి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఉపాధిహామీ సామాజిక తనిఖీలో బాధ్యులను చేయొద్దని, ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామ పంచాయితీలకు ఫీల్డ్ అసిస్టెంట్ వెంటనే నియమించాలని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మెటర్నిటీ సెలవుల జీతాలు, జేపీఎస్, ఓపీఎస్‌ల జీతాలు చెల్లించాలని అన్నారు. పంచాయితీ కార్యదర్శులకు ప్రభుత్వ ఉద్యోగుల్లా నిర్దిష్ట పనివేళలు కేటాయించి స్పష్టమైన జాబ్ చార్టును తెలియజేయాలని, కార్యదర్శులకు ట్యాబ్ మరియు సిమ్ కేటాయించాలని కోరారు. మూడు నెలలుగా ఎటువంటి సెలవులు లేకుండా నిర్విరామంగా పనిస్తున్నామని, సెలవు దినాల్లో పనిచేయించవద్దని కోరారు. కార్యక్రమంలో నిట్టు కిషన్ రావు, శ్రీధర్, నాగేష్, అశోక్, మహేష్, కవిత, భారత్, జయశ్రీ, బాలకృష్ణ, ఎం సువార్త ,డి సుశీల, లావణ్య, జాస్మిన్, అనుష, శ్వేత,అశ్వంత్, ంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

నేడు సీఎం కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-విలేకరుల బృందం

ముప్కాల్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన విజయోత్సవ' కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి నరేష్ ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. పంచాయితీ సెక్రటరీలు పోటీల నిర్వహణ గురించి గ్రామస్థులకు, ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో గౌస్ మొహినోద్దీన్, పంచాయతీ సెక్రటరీలు మల్లేష్ యాదవ్, గౌతమి, విజ్ఞేష్, రాజు, హన్మాండ్లు, నరేష్, దేవేందర్ పాల్గొన్నారు.

మోపాల్:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీల ఏర్పాట్లను సోమవారం ఎంపిడిఓ రాములు నాయక్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10, 11, 12 తేదీల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో ఎంపీవో కిరణ్ కుమార్, ఎంఈఓ గేమ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

జక్రాన్‌పల్లి :సీఎం కప్ క్రీడల గురించి మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో సతీష్ కుమార్ సోమవారం సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో రేపు జరగబోయే సీఎం కప్ క్రీడల గురించి ఎంపీడీవో చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

మెండోర :మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వనజ తెలిపారు. ఈ టోర్నమెంటులో కబడ్డీ , ఖోఖో , వాలీబాల్ పోటీలు ఉంటాయని అన్నారు.

ముగిసిన రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 7 నుండి 9 వరకు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల క్రీడ మైదానంలో జరిగిన 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-17 బాల బాలికల టోర్నమెంట్ సోమవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోవింద్ క్రీడాకారులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థిగా ముఖ్యఅతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. మహారాష్ట్రలో జరిగే జాతీయ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ ఈటోర్నమెంట్లో ఎంపికైన క్రీడాకారులను జనవరి 6 నుండి 9 వరకు మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో జరిగే జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టుకు శిక్షణ శిబిరం నిర్వహించి పంపనున్నా మన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుప్పాల లక్ష్మీ నర్సయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్ దాస్, టోర్నమెంట్ అబ్జర్వర్ శ్యాంసుందర్ శర్మ, శ్రీనివాస్, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు ఎం.సుజాత, సిహెచ్ నవీన్, ఎస్సి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ షబానా బేగం, బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ జైశీల, సీనియర్ ఉపాధ్యాయులు జిల్లా ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

13న పంచాయత్ రాజ్ కార్యాలయం ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 13న కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాలో పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టియుసిఐ జిల్లా నాయకులు మురళి అన్నారు. సోమవారం డిచ్‌పల్లి, గన్‌పూర్, గొల్లపల్లి, అమృతాపూర్, నడ్పల్లి, ధర్మారం గ్రామాల్లోని కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రమేష్, నవీన్, సాయిలు, సుశీల, నర్సయ్య, సాయికిరణ్ పాల్గొన్నారు.

ఆర్మూర్ కౌన్సిలర్ల అక్రమ వసూళ్లు మానుకోవాలి : సీపీఐ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న ప్రజల నుండి అనుమతుల కొరకు కౌన్సిలర్లు అక్రమంగా యాభై వేయల నుండి లక్ష రూపాయల వరకు వసులు చేయడం మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆరెపల్లి సాయిలు అన్నారు. పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. కౌన్సిలర్లను గెలిపిస్తే బరితెగించి డబ్బులు వసూలు చేయడం ఏంటని అన్నారు. దీనిపై ప్రజలకు మున్సిపల్ కమిషన్ సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమలాపురం రాజన్న, శీను, నరేష్, రాజు, మంగ పాల్గొన్నారు

వ్యవసాయ అనుబంధ రంగాలకు తగిన నిధులు ఇవ్వాలి

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

వ్యవసాయ అనుబంధ రంగాలకు తగిన నిధులు ఇవ్వాలి, రైతంగా సమస్యలు పరిష్కరించాలని ఈనెల 18న జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయండి అని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల ద్వారక నగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగలైన పాడి పరిశ్రమ, గొర్రె మేకల, మత్స్య శాఖలకు తదితర రంగాలకు తగిన నిధులు కేటాయించడం లేదన్నారు. ఈనెల 18 న జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద రైతు ధర్నా ఉంటుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమానికి ఇచ్చిన లిఖిత పూర్వ హామీలను అమలు చేయాలని, విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించాలని, రైతు ఉద్యమంలో కేసులను ఎత్తివేయాలని, ఎంఎస్పి మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని ఆమోదించాలని, హర్యానా నుండి ఢిల్లీ కేంద్రానికి వస్తున్న రైతులపై నిర్బంధ కాండను ఆపివేయాలని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలను పరిష్కరించి కౌలు కార్డులు అందించాలని, వారికి అన్ని రకాల పథకాలు అమలు జరపాలని, 2 లక్షల రుణమాఫీ చేయాలని, బోనస్ అన్ని రకాల పంటలకు ఇవ్వాలని వారన్నారు. జిల్లాలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని. ఎన్ సి ఎస్ ఎఫ్ సారంగాపూర్ ఫ్యాక్టరీ తెరిపించాలని, ధరణి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు బి సాయిలు,అగ్గు ఎర్రన్న, ఆర్ బాబురావు, బి బుచ్చన్న, బి.గంగారం, ఆర్ గంగాధర్ పాల్గొన్నారు.

100కు కాల్ చేస్తూ న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ- నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలోని బినోల గ్రామానికి చెందిన బోసి హన్మాన్లు గత శుక్రవారం మద్యం సేవించి 100 డయల్ నెంబర్కు పదేపదే ఫోన్ చేసి న్యూసెన్స్ చేయగా కేసు నమోదు చేసుకొని సోమవారం కోర్టులో హాజరుపరచగా రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. పదే పదే ఫోన్ చేసి న్యూసెన్స్ చేస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థి



నవతెలంగాణ-బోధన్

లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ జిల్లా గవర్నర్ వేమురి లక్ష్మీ, లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు బసవేశ్వరరావుల మనవరాలు అయిన పోలవరపు అన్విత జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించారని బసవేశ్వరరావు సోమవారం తెలిపారు. కోయంబత్తూర్‌లో జరిగిన అండర్ 11 జట్టు తరఫున ఇన్‌లైన్ హాకీక్యాడెట్స్ ఆధ్వర్యంలో 62వ జాతీయ స్కేటింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొని వేమూరి అన్విత బంగారు పతాకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేమూరి బసవేశ్వరరావు, వేమూరి లక్ష్మీ మనవరాలి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

యువజన కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

నవతెలంగాణ-రెంజల్

ఇటీవల ఎన్నికైన బోధన్ నియోజకవర్గ యువజన నాయకులు కార్తీక్ యాదవ్, యువజన సంఘం మండలాధ్యక్షులు గైని కిరణ్‌ను బోధన్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయగౌడ్ రెంజల్ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు సగ్గ వెంకటి, మహిళా నాయకురాలు ఇందిరాదేవి, సీనియర్ నాయకులు ధనుంజయ్, సురేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, సిహెచ్ రాములు, హైమద్ చౌదరి, స్థానిక నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

కిందిస్థాయి సిబ్బందితోనే

పశువులకు చికిత్స

సక్రమంగా విధులకు హాజరుకాని మద్నూర్, మేనూర్ ఇంచార్జి పశువైద్యులు

- ఆవేదన వ్యక్తం చేస్తున్న పాడిరైతులు
- పట్టించుకోని పశు ఉన్నతాధికారులు

నవతెలంగాణ-మద్నూర్

మూగజీవాల చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం పశువైద్య ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల స్థానంలో ఇంచార్జి వైద్యులకు నియమించింది. అయితే ఇంచార్జి వైద్యులు నెలలు గడుస్తున్నా పత్తా లేకుండా పోయారు. ఏ ఒక్క రోజు కూడా ఆస్పత్రులకు రావడం లేదు. పశువులకు చికిత్సలు అందించడం లేదని పాడిరైతులు ఆరోపిస్తున్నారు.

మద్నూర్ మండల కేంద్రంలో గల పశు వైద్యశాల పెద్దది. ఇక్కడ పశువులకు వైద్యం అందించాల్సిన ఇంచార్జ్ పశువైద్యాధికారి విధులకు ఏ ఒక్క రోజు కూడా హాజరుకావడం లేదు. దీంతో ఆసుపత్రి కిందిస్థాయి సిబ్బంది మాత్రమే పశువులకు చికిత్సలు అందిస్తున్నారు.

ఇక మేనూర్ పశు వైద్యశాలలో డాక్టర్ లేక ఇన్చార్జి వైద్యులకు బాధ్యతలు అప్పగిస్తే అక్కడ కూడా ఏ ఒక్క రోజు కూడా పశువైద్యులు కనిపించలేక కిందిస్థాయి సిబ్బంది మాత్రమే పశువులకు చికిత్సలు అందిస్తున్నారు. నవతెలంగాణ ప్రతినిధి మద్నూర్, మేనూర్ పశువైద్య ఆస్పత్రులను పలుమార్లు సందర్శించినప్పటికీ ఇన్చార్జి వైద్యులు విధులకు హాజరుకాలేదు. డాక్టర్లు ఎందుకు రావడం లేదని కిందిస్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకోగా సరైన సమాధానం ఇవ్వలేదు. పశువులు రోగాల బారిన పడితే అసలైన వైద్యులు ఆసుపత్రిలో ఉండకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది మూగజీవాలకు తెలిసీ తెలియని వైద్యం అందిస్తున్నారు. జిల్లా పశు వైద్య అధికారులు తనిఖీలు చేపట్టి విధులకు సక్రమంగా హాజరుకాని పశువైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పాడిరైతులు కోరుతున్నారు.



మద్నూర్ పశువైద్యశాలలో డాక్టర్ లేక పశువులకు చికిత్స అందిస్తున్న కిందిస్థాయి సిబ్బంది

నీటి సమస్యపై వినతి

- బోర్గాంను పరిశీలించిన అధికారులు
- మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామ చివరనున్న ఎస్సీ కాలనీకి నీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో వెంకటేష్ జాదవ్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఎంపీవో రఫీ హైమద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గబ్బర్ సింగ్ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. వాటర్ ట్యాంక్ దగ్గరలో ఉన్న కాలనీవాసులు కులాయిలకు ట్యాప్‌లను తొలగించడంతో చివరి వరకు రావడం లేదని తెలుసుకున్నారు. ఈ కాలనీకి ఒక ప్రత్యేక పైప్లైన్ ద్వారా నీటిని అందించడమే కాకుండా, కాలనీలోనున్న చేతిపంపులో మోటర్ చెడిపోవడంతో దానిని మరమ్మతులు చేయించి రెండు మూడు రోజుల్లోపు కాలనీవాసులకు తాగునీటి సమస్యలు పరిష్కరించనున్నట్టు వారు పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లచింగారి భూమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, రెంజల్ మండల ఇన్చార్జ్ కిన్నెర మోహన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సమస్యను పరిశీలిస్తున్న అధికారులు

ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలి

- ఎంపీఓకు వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి గ్రామపంచాయతీ కార్యదర్శులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎడపల్లి మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ అధికారి మన్మోహన్ శాస్త్రికి సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు. అమీన్ ఫిర్దోస్, పద్మావతి, శ్రీనివాస్, రామ్‌రెడ్డి గంగాధర్, సాయికుమార్, తోట నగేష్, రవి ప్రకాష్‌రెడ్డి, తోట నగేశ్వర్, ప్రేమ్ దాస్, జవాజి రాజు, రాజేందర్, శ్రీనివాసులు, బెల్దారి రంజిత్, రమేష్, నాగరాజుగౌడ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని దేవపల్లి గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి ఇటీవల బైక్‌పై నుంచి జారిపడి గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని మెడికేర్ ఆస్పత్రిలో బాధితుడిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ సోమవారం పరామర్శించినట్లు మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ ముదాం నర్సింలు తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మంగారెడ్డి తదితరులున్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. నిరుపేదలకు ఆసుపత్రి ఖర్చులకు గానూ ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన స్పష్టం చేశారు. గ్రామ అధ్యక్షులు సగ్గ వెంకటి, స్థానిక నాయకులు సాయిబాబాగౌడ్, బి.రవి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఇందిరాదేవి, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు సురేందర్‌గౌడ్, ఆసాని అనిల్, హైమద్ చౌదరి, సాయాగౌడ్, ఆనంద్‌కుమార్, బాలాజీ, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

నేడే మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-తాడ్వాయి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు నేటి నుండి ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ సోమవారం తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు జూనియర్, సబ్ జూనియర్, సీనియర్స్ విభాగాల్లో కబడ్డీ వాలీబాల్ పోటీల్లో వివిధ పాఠశాలల జట్లు పాల్గొనాలని, 10, 11, 12వ తేదీల్లో ముగింపు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో 16, 21వ తేదీల్లో జరుగుతాయని 27 జనవరి 2 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు.

రైతు గ్యారెంటీ చట్టాలను అమలు చేయాలి

నవతెలంగాణ-రెంజల్

గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ రైతులు పాదయాత్ర చేపట్టగా 740 మంది రైతులు అమరులయ్యారని, నల్ల చట్టాలను రద్దు చేస్తూ, గ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బోర్గం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. ఢిల్లీ సరిహద్దుల్లోని రైతులకు గ్యారెంటీ చట్టాలను అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. దీంతో పాటు స్వామినాథన్ సిఫారసును అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుట్టి నడిపి నాగన్న, మండల అధ్యక్షులు పెద్దులు, జిల్లా ఉపాధ్యక్షులు పార్వతి రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే నసీర్, ఎల్ గంగాధర్, ఒడ్డెన్న, కాశ రవి, వైద్యనాథ్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటికే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

లబ్ధిదారుల ఇంటికే నేరుగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రరెడ్డి అన్నారు. మండలానికి మంజూరైన 113 షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు ఆదేశానుసారం చెక్కులను ఇంటికెళ్లి పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు గోపాల్, షాహిద్ పాషా, నరసింహారెడ్డి, ఫరూక్ సాబ్, మసూద్, సురేందర్‌గౌడ్, అహ్మద్, శ్రీరామ్‌గౌడ్, ఆర్ఐ మొహమ్మద్ పాల్గొన్నారు.

విద్యతో పాటు ఆటపాటలూ నేర్పించాలి

నవతెలంగాణ-ఎడపల్లి

అంగన్వాడీ కేంద్రానికి వచ్చే బాలబాలికలకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, ఆటపాటలను నేర్పించాలని, అప్పుడే వారిలో దాగున్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని ఐసిడిఎస్ ఎడపల్లి మండల పర్యవేక్షకురాలు విజయరాణి అన్నారు. మండలంలోని దుబ్బ తాండ అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం ఆమె సందర్శించారు. బాల బాలికల హాజరు పట్టికలతోపాటు సంబంధిత రికార్డులను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందరికీ పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు శారద పనితీరుపట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందుగా గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్ బాల బాలికలకు అల్పాహారంతో పాటు, బిస్కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శారద, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్, మాజీ సర్పంచ్ దశరథ్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



వినతిపత్రాన్ని అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-తాడ్వాయి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీకి పంచాయతీ కార్యదర్శులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీ ఏబిసిడిలుగా గుర్తించకపోవడం సీనియారిటీ జాబితా రూపొందించి సూపరింటెండెంట్ వేతనం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన కార్యదర్శుల కుటుంబాల్లో కారుణ్య నియామకాలు చేపట్టి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తీరుగా సమయపాలన కేటాయించాలని ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తమకు మినహాయింపు ఇవ్వాలని, ఉపాధి హామీలో తమను పర్యవేక్షకులుగా మాత్రమే ఉంచాలని కోరారు. నాలుగు సంవత్సరాల సీనియారిటీ ఉన్నవారి జాబితా తయారుచేసి తక్షణమే పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బాలు, ప్రవీణ్, సంజీవ్ తదితరులున్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-పొతంగల్

పొతంగల్ మండలంలోని టాక్లీ గ్రామంలో సోమవారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు పశువైద్యులు తెలిపారు. పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో మొత్తం 48 పశువులను పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చినట్టు పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్ సురేష్ కుమార్ తెలిపారు. కృత్రిమ లింగ నిర్ధారిత గర్భాధారణ ద్వారా ఆడదూడలే పుడతాయని తెలిపారు. శిబిరంలో జేవివో మంజుల, పశు సహాయకులు సుధీర్‌గౌడ్, గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి, గోపాలమిత్రులు తుకారాం, సాయిలు, రాము, నాగేష్, మైత్రి రాజేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాసరావుతో పాటు నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాసరావు మాట్లాడారు. ఎడపల్లి మండలంలోని మంగల్‌పాడ్, నెహ్రూనగర్, ఎడపల్లి, అంబం(వై), ఆయా గ్రామాలలోని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డికి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పులి శ్రీనివాసరావుతో పాటు, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంద్ర సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎడపల్లి జైతాపూర్ సహకార సంఘాల అధ్యక్షులు పోల మల్కారెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరటూరి సత్యనారాయణ, బొబ్బిలి శ్రీనివాస్, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటీ లింగం, ముదిరాజ్ సంఘం ఎడపల్లి మండలాధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న, నాయకులు ఎల్లయ్య యాదవ్, సంపత్ కుమార్, నవీన్, రత్నాకర్‌రెడ్డి, కుంట శ్రీనివాస్, జైపూర్ శ్రీనివాస్‌గౌడ్, దేగం గణేష్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాఠశాలకు ప్రహరీ నిర్మించండి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

పాఠశాలకు ప్రహరీ గోడ లేక పందులు, కుక్కలు పాఠశాల ఆవరణలో సంచరిస్తున్నాయని, దాంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ లేక పందులు, కుక్కలు, పాములు, బాగా తిరుగుతున్నాయని, విద్యార్థినీ విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. పిల్లలు భవనం ముందున్న బాత్రూంకు వెళ్లాలన్నా పందులు అడ్డువచ్చి విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సంగమేశ్వర్ గ్రామస్తులు కరికే మురళి, సడుగు లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ రాజేందర్, జిల్లా కోశాధికారి కడమంచి సిద్ధిరాములు, కామారెడ్డి మండల అధ్యక్షుడు దుబ్బాక నవీన్ పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న

108 సేవలు ప్రారంభం



108ను ప్రారంభిస్తున్న శ్రీధర్‌గౌడ్ తదితరులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్ వాహనాన్ని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు చొరవతో మండలానికి 108 వాహనాన్ని మంజూరు చేసినట్టు వారు పేర్కొన్నారు. మండలంలో అత్యవసర సేవలు అందించడానికి ఈ వాహనాన్ని మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని ఎక్కడైనా ప్రమాదాలు జరిగినా, అత్యవసరంగా గర్భిణులకు ఇతర ఆసుపత్రులకు తరలించడానికైనా ఈ సేవలు వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, షాహిద్ పాషా, ఫరూక్ సాబ్, మసూద్, సురేందర్‌గౌడ్, శ్రీరామ్‌గౌడ్, పర్వత రావు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలం కబ్జా నుంచి కాపాడాలి

కలెక్టరేట్‌ను ముట్టడించిన మోస్రా మైనార్టీ కమిటీ

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

మైనార్టీలకు సంబంధించిన శ్మశాన వాటిక స్థలం కబ్జా కాకుండా కాపాడాలని గ్రామ మైనారిటీ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీలు మాట్లాడుతూ.. కొన్ని సంత్సరాల కితం మైనార్టీల శ్మశాన వాటిక స్థలాన్ని కుల పెద్ద ఖాదర్ హుసేన్ పేరుపై రిజిస్టర్ చేశారు. కుల పెద్ద ఖాదర్ హుసేన్ మృతి చెందటంతో ఆయన వారసులు ఆ స్థలం తమదని కబ్జాకు పాల్పడుతున్నారని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. తమ శ్మశాన స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలని వినతిపత్రంలో కోరినట్లు మోస్రా మైనారిటీ కమిటీ సభ్యులు తెలిపారు.



కలెక్టరేట్ ఎదుట మైనార్టీ నాయకులు

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్



వివరాలు తెలియజేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బాల్కొండ

భార్యను అతి కిరాతకంగా హత్య చేసిన ఆమె భర్తను అరెస్టు చేసినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వన్నెల్ (బి) గ్రామంలో ఆదివారం జరిగిన మహిళా దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. మండల కేంద్రంలోని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్మూర్ రూరల్ సీఐ కే శ్రీధర్ రెడ్డి, బాల్కొండ ఎస్ఐ బి నరేష్ వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా బిలోలి తాలూకా బెల్కొని గ్రామం నుంచి జంగ శివకల తన భర్త రాజుగంగారం తో కలిసి వచ్చి వన్నెల్ (బి) గ్రామంలో జీవనం కొనసాగిస్తున్నారు. భర్త రాజు గంగారం తాగుడుకు బానిసై గత ఆరు నెలలుగా భార్యతో తరచూ గొడవ పడుతుండేవాడని, ఈ క్రమంలో ఆదివారం రాత్రి భార్య శివకల నిద్రిస్తున్న సమయంలో భర్త గొడ్డలితో కిరాతకంగా తలపైన నరకడంతో అక్కడికక్కడే శివకల మృతి చెందింది. భార్యను హత్య చేసిన అనంతరం భర్త రాజుగంగారం పరారయ్యాడు. సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు రాజుగంగారం ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఉమ్మడి మండలంలో సర్పంచ్‌లుగా కొనసాగిన మాజీ సర్పంచ్‌ను బోధన్ రూరల్ పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టులు చేసి బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనందున చలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. దాంతో నిరసనలకు పాల్పడే అవకాశం ఉందని భావించి పోలీసులు మాజీ సర్పంచులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ.. తక్షణమే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లేనియెడల రాష్ట్రంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు సోమవారం ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టి మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని, కానీ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు-మనబడి, పల్లెప్రగతి, గ్రామపంచాయతీల భవన నిర్మాణాలు, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీలు చేపట్టి గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దామని తెలిపారు. తమ పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టయిన వారిలో సుదర్శన్, రావుబా గంగాధర్, వీరన్న, చీల గంగారాం, గంగాధర్, నాగయ్య, రాజు తదితరులున్నారు.

కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నూతనంగా ఎన్నికైన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నడుకుడ వెంకటేశును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నడుకుడా వెంకటేష్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, నారాయణపేట గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, మాజీ ఎంపిటిసి రూపాల గంగారెడ్డి, జెడి మల్లేష్ పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ అధ్యక్షున్ని సన్మానిస్తున్న మండల నాయకులు

ఏఎంసీ కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం చైర్మన్ సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి భారతి నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తామని రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విట్టం జీవన్, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య, ఏవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కార్యవర్గాన్ని సన్మానించిన కార్యదర్శి

వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపికైన నలంద విద్యార్థులు



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శినిలో పట్టణంలో నలంద హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు యాజమాన్యం తెలిపారు. నలంద హై స్కూల్ నుంచి సిహెచ్. సహస్ర, శ్రీ లక్ష్మి న్యాచురల్ ఫార్మింగ్ ప్రదర్శన ద్వారా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని, ప్రదర్శనలో వ్యవసాయదారులకు నూతన పద్ధతులు తెలియజేశారని అన్నారు. విద్యార్థులను స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో సర్టిఫికెట్, మెడల్స్‌తో సన్మానించారు. కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ గైడ్ టీచర్స్ అశోక్, సందీప్, నిఖిల , తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ మోడలింగ్ అండ్ థింకింగ్ కాంపీటీషన్‌లో కంజర పాఠశాల విద్యార్థులు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-మోపాల్

ఈనెల 6, 7వ తేదీల్లో నిజామాబాద్ నగరంలోని ఎస్ఎఫ్ ఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో కంజర గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐదు విభాగాల్లో పోటీ పడగా మ్యాథ్స్ మోడలింగ్ అండ్ థింకింగ్ కాంపిటేషన్‌లో పదవ తరగతి విద్యార్థులు ఆర్ నవదీప్ సాయి, సిహెచ్ వంశీకృష్ణ, రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారని తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగంలో 8వ తరగతి విద్యార్థినులు ఆర్ సాహితి, వి.భవ్యశ్రీ జిల్లా స్థాయికి ఎన్నికయ్యారని ప్రధానోపాధ్యాయులు గోపాల చారి సోమవారం తెలిపారు. ఎంపికైన విదార్థులను అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

బేస్ బాల్ జిల్లా జట్టుకు తృతీయ స్థానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జగిత్యాల్ జిల్లాలో ఈనెల 6 నుండి 8 వరకు నిర్వహించిన ఇంటర్ డిస్టిక్ బేస్ బాల్ టోర్నమెంట్లో నిజామాబాద్ మహిళల జట్టుకు తృతీయ స్థానం వచ్చిందని జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ తెలిపారు. మహిళల జట్టుకు తెలంగాణ బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన సెక్రెటరీ శ్వేత , కోశాధికారి డాక్టర్ కృష్ణ జట్టుకు బహుమతులు అందించారని అన్నారు. జిల్లా జట్టును జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ నరేష్, మౌనిక, సీనియర్ క్రీడాకారిణి అర్చన, వ్యాయామ ఉపాధ్యాయురాలు జోష్న, శ్రీలత అభినందించారు.

దీన్ దయాళ్ జాతీయ ఉపకార వేతనానికి సత్యశోధక్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-సిరికొండ

'దీన్ దయాళ్ స్పార్ష్ యోజన' ద్వార ఉపకార వేతనాల కొరకు భారత తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పిలాటలి ప్రిలిమినరీ, ప్రాజెక్ట్ లెవల్-2లో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి పి.సిద్దార్థ్ జాతీయ ఉపకార వేతనానికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. పిలాటలి ప్రాజెక్ట్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న పి.సిద్దార్థ్ భారతీయ శిల్పకళ నిర్మాణాలు (ఆర్కిటెక్చర్ ఇన్ ఇండియా) అనే అంశంపై తపాలా శాఖ రూపొందించిన భారతీయ శిల్పకళ నిర్మాణాలకు సంబంధించి స్టాంపులను సేకరించి వాటి చారిత్రక వివరాలను ప్రాజెక్టు తయారు చేసి సమర్పించడం ద్వారా ఉపకార వేతనానికి ఎంపిక అయిందని అన్నారు. ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని ఇందిరానగర్ తండా ,తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సోమవారం ఎంపిడిఓ బాలకృష్ణ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులకు అందించే భోజనాన్ని నాణ్యమైంది అందించాలని అన్నారు. సరుకుల నాణ్యతపై దృష్టి సారించాలని, ప్రతిరోజు విద్యార్థుల ఆరోగ్యంపైదృష్టి పెట్టి, అంగన్వాడీలకు సరఫరా అయ్యే సరుకులపై ముద్రించిన తేదీలను గమనించాలని ఆదేశించారు .

మనుగడకోసం మానవ హక్కులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మానవ హక్కులు వినియోగించుకోవాలని హ్యూమన్ రైట్స్ యాంటి క్రైం అసోషియేషన్ మెంబర్ పుల్గం మహేశ్ అన్నారు. మానవ హక్కులు మానవులందరి గౌరవాన్ని రక్షించే ప్రమాణాలని, మనిషి స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి హక్కులు సహకరిస్తాయని తెలిపారు. హక్కులు లేని మనిషి బానిసతో సమానం అని, ప్రపంచంలోని ప్రతి ఒకరు ఎలాంటి వివక్షకు గురికాకుండా సమనహక్కులతో జీవించాలని ఐక్యరాజ్య సమితి లక్ష్యంగా పెట్టుకుంది అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ లక్ష్యాన్ని నేరవేర్చుటకు 1948 డిసెంబర్ 10న విశ్వమానవ హక్కులు ప్రకటన చేసిందని. అందువల్ల అంతర్జాతీయ మానవ హక్కుల దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు అని అన్నారు. ఈసందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ కార్మికుల, పేదల సమస్యలు పరిష్కరించండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వినతి
- ప్రజావాణిలో వినతుల వెల్లువ

నవతెలంగాణ-కంఠేశ్వర్

వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... ఎన్నికల్లో హామీలు ఇస్తూ ఎన్నికల తర్వాత వాటిని బుట్ట దాఖలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో కూలీ బంధు రూ.12 వేలు, పింఛన్లు 4వేలు, కౌలు రైతులకు కౌలు రైతు భరోసా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు రుణాలు, ఇంటి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించే పథకం అమలు చేయాలని, ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 5లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కలిపి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో 2,500 మహిళలకు అమలుకు నోచుకోవటం లేదని తెలిపారు. ధరణి వల్ల అక్రమ కబ్జాలకు పాల్పడిన వారి నుండి భూమిని తీసుకొని పేద ప్రజలకు ఇచ్చేవిధంగా సమర్థవంతమైన చట్టం తేవాలని డిమాండ్ చేశారు. అమలు చేయ కపోతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొర్ర సత్యనారాయణ పెద్ది వెంకట్రాములు, గోశం లక్ష్మి, బొర్ర పెద్ద సాయిలు, నర్సయ్య పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న వ్యకాస నాయకులు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితురాలు

నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఓ వ్యక్తి మోసం చేశాడని ప్రజావాణిలో బాధితురాలు నజీయసుల్తానా ఫిర్యాదుచేసింది. నిజామాబాద్ ముజాహిద్ నగర్‌కు చెందిన నజీయ సుల్తానా బీఎస్సి నర్సింగ్ కోర్స్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో 2024 నవంబర్ 6న జిల్లా ఆరోగ్యశాఖలో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయగా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా అపరిచిత వ్యక్తి నవంబర్ 30న ఫోన్ చేసి జాబ్ అప్లికేషన్ రిజెక్టు లిస్టులో ఉందని తెలిపి ఉద్యోగం వచ్చే విధంగా చేస్తానని చెప్పారని తెలిపారన్నారు. అందుకు కొంత మొత్తం ఖర్చు పెట్టాల్సి వస్తుందని, ఉద్యోగం గ్యారంటీ అని చెప్పి సదరు వ్యక్తి అదేరోజు పలుమార్లు ఫోన్‌చేసి డబ్బులు అడగడంతో రూ 1.50 లక్షలు అడుగగా గూగుల్‌పే ద్వారా 1.40 లక్షలు వరకు పంపినట్టు తెలిపారు. తనకు జరిగిన మోసంపై బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు స్వప్నతో కలిసి ప్రజావాణిలో అంతకు ముందు 1వ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమె వివరించారు.

రాజీవ్ గృహకల్పలో మంచినీటి సమస్యను తీర్చండి : ఐద్వా

నాగారం రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్ లో మంచినీటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ..దాదాపు 15 రోజులుగా మంచినీటి సమస్య ఉందన్నారు. ఈ సమస్యపై అధికారులు త్వరగా స్పందించాలని లేదంటే ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా నగర కమిటీ సభ్యురాలు శ్రీదేవి, అపార్ట్‌మెంట్ డెవలప్మెంట్ కమిటీ జనరల్ సెక్రెటరీ పవర్ కృష్ణ, క్యాషియర్ వాసాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఐటిఐలకు నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ

జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

సమస్యలకు నిలయంగా మారిన ప్రభుత్వ ఐటిఐలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రభుత్వ ఐటిఐల్లో కనీస మౌళిక వసతులు లేవని అవేదన వ్యక్తం చేశారు. అనేక ట్రేడ్‌లలో సరైన రామెటీరియల్స్ లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్ చేయడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సోలార్ ట్రేడ్‌లో, కోప ట్రేడ్, ఇతర ఎలక్ట్రీషియన్ ట్రేడ్లకు సంబంధించి ఎక్విప్మెంట్స్ కల్పించాలని కోరారు. త్రాగునీటినీ, బాత్రూమ్స్ ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే విద్యార్థులకు ప్రాక్టికల్స్ సంబంధించిన పుస్తకాలను ప్రభుత్వమే ఉచితంగా అందించాలని అన్నారు. మరియు విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ సంభందించిన పక్క భవనాలు నిర్మించాలని లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దినేష్, నాయకులు ఆజాద్, చరణ్, రాము, నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక దృష్టి సాధించాలి

నవతెలంగాణ -ధర్పల్లి

విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంపై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని ఎంపిడిఓ బాలకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, భోజన ఏజన్సీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. భోజన సమయంలో ప్రధానోపాధ్యాయులు పంటకాలను పరిశీలిస్తుం డాలని ఆదేశించారు. మెనూ ఆధారంగా విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి కల్పించాలని, పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా పరిశుద్ధ పదార్థాలను వంటకాల్లో వడ్డించాలని కోరారు. కార్యక్రమంలో డిటి ప్రవీణ్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న ఎంపీడీవో బాలకృష్ణ

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి, ఉపాధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నూతనంగా నియామకమైన నరేందర్, శైలేందర్‌ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోసోమవారం సన్మానించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్, ఉపాధ్యక్షుడు శైలేందర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, నాయకులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయండి

- యుఎస్ఎఫ్ఐ
- రూరల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి పెద్ది సూరి పిలుపునిచ్చారు. సోమవారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చేతులమీదుగా యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ.. యుఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభలు ఈ నెల 14,15తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేణుగోపాల్, మారుతి, విష్ణు, విశాల్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు పిపిఆర్ వ్యాక్సినేషన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్, జక్రాన్‌పల్లి గ్రామాల్లో జీవాలకు పిపిఆర్ వ్యాక్సినేషన్ చేసినట్టు మండల పశు వైద్యాధికారి ఆశ్రిత సోమవారం తెలిపారు. 950 గొర్రెలకు, 184 మేకలకు పిపిఆర్ వ్యాక్సినేషన్ వేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నరు.

హామీలు అమలు చేయాలని సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-మాక్లూర్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్షణమే ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు ఇంటి స్థలం లేని వారికి గృహ నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉపాధి పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ద్యారంగుల శ్రీను, సిపిఎం పార్టీ మండల నాయకులు సంపంగి సాయిలు, రేపని సుదర్శన్, ద్యారంగుల శేఖర్, ద్యారంగుల శ్రీను, రైతులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి

- పీడీఎస్‌యు నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ యూనివర్సిటీలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు ప్లే కార్డ్స్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న ఎన్నికల సమయంలో హామీలు ఇస్తూ అధికారంలో వచ్చిన తర్వాత అమలు చేయడం లేదని అన్నారు. కళాశాల వల్ల నాలుగు జిల్లాల విద్యార్థులకు ఉపయోగపడుతుందని, జిల్లాలోని ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో మాట్లాడి నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు అక్షయ్, నిఖిల్, బిందు, రాకేశ్, రాజేందర్, రవీందర్, బీమేశ్, కార్తీక్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.



పంచనామా చేస్తున్న ఎంఆర్ఐ

నిప్పంటుకుని గుడిసె దగ్ధం

- బయటపడ్డ ఒంటరి వృద్ధురాలు

నవతెలంగాణ -ధర్పల్లి

మండలకేంద్రంలోని మెలగుట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న సంపంగి సాయమ్మ అనే ఒంటరి వృద్ధురాలు నివసిస్తున్న గుడిసెకు నిప్పంటుకుని పూర్తిగా కాలిపోయింది, వృద్ధురాలు ప్రాణాలతో బయట పడింది. ఆదివారం రాత్రి భోజనం అనంతరం వృద్ధురాలు ,తన మనమరాలు నిద్రించారు. 10 గంటల సమయంలో ు గుడిసెకు నిప్పు అంటుకోగా మంటల వేడికి మనమరాలికి మెళకువ రావడంతో నిప్పంటుకుందని గమనించిన మనవరాలు కేకలు వేయడంతో సమీపంలోని కాలనీవాసులు హుటాహుటిన చేరుకున్నారు. వృద్ధురాలిని బయటకు తీసి మంటలను ఆర్పివేశారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. 40 వేల నష్టం జరిగినట్లు వెల్లడించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది రాజు, సమేందర్, రాజేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు. బాధితురాలికి బాసటగా నిలిచినా మాజీ ఎంపిపి నల్ల సారిక హన్మంత్ రెడ్డి నిరుపేద వృద్ధురాలికి ఉన్న పూరి గుడిసె కాలిపోవడంతో తెలుసుకున్న మాజీ ఎంపిపి నల్ల సారిక హన్మంత్ రెడ్డి చలించి నిలువ నీడలేని వృద్ధురాలికి మానవతా దృక్పదంతో కొంత నగదును అందించి ఆదుకున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు .

సీఎం కప్ 2024 ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-డిచ్‌పల్లి

క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగు సిఎం కప్ అని, దీనిని ఈ క్రీడల ద్వారా యువతలోని ప్రతిభను ప్రోత్సహించడానికి ఇదో మంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ లక్ష్మారెడ్డి, ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి, ఖిల్లా డిచ్ పల్లి లోని జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద ఈనెల 10,11 నిర్వహించే సిఎం కప్ ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. ఇందల్ వాయి స్పోర్ట్స్ కమిటీలో ఎంపిడిఓ లక్ష్మారెడ్డి, తహసిల్దార్ వెంకట్రావు, ప్రభాకర్, మండల విద్యాశాఖాధికారి అశోక్, డిచ్‌పల్లి, ఇందల్‌వాయి ఎస్‌హెచ్ఓ మనోజ్ కుమార్, మొహమ్మద్ షరీఫ్, పిఈటిలు, పీడీలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే క్రీడలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ (ఓపెన్ టు ఆల్, జూనియర్స్‌కి ప్రత్యేకంగా) ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ రాజ్ కాంత్ రావు, శ్రీనివాస్ గౌడ్,పిడి రాజేశ్వర్, పిఈటీలు, పిడి పాల్గొన్నారు.

టీయు ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ మెన్, ఉమెన్ చాంపియన్‌షిప్ ఈనెల 11న నిర్వహిస్తామని, 12న వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తామని వర్సిటీ డైరెక్టర్ స్పోర్ట్స్ డాక్టర్. జి. బాలకిషన్, ఆర్గనైసింగ్ సెక్రటరీ డాక్టర్ బి ఆర్ నేత తెలిపారు. ఈ పోటీలకు వర్సిటీ పరిధిలోని డిగ్రీ, పి జి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

మద్యానికి బానిసై ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలోని శివతాండ గ్రామంలో మద్యానికి బానిసై కొండా బాబు (30) ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. తాగుడుకు బానిసైన బాబు ఈ నెల 5న భార్య మమతతో గొడవ పడగా ఆమె చెవికి గాయం కావడంతో వాళ్ల అన్న వచ్చి తల్లిగారింటికి తీసుకువెళ్లాడు. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న బాబు సోమవారం మధ్యాహ్నం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం మేరకు ఎస్సై వినయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిపై కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలు బాల్కొండ నియోజకవర్గం పేరుతో కరపత్రా లను ముద్రించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సాధించిన విజయాల గురించి ముద్రించిన కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్నూరి ప్రదీప్, సింగిరెడ్డి శేఖర్, దూలూరి కిషన్ గౌడ్, నల్ల గణేష్ గుప్తా, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు శైలేందర్ పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి :కరపత్రాలతో ప్రచారం చేస్తున్న నాయకులు

బాల్కొండ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలంలో అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనుల గురించి సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి కర పత్రాలు అందజేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం 500 కే సిలిండర్,గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్,రెండు లక్షల రుణమాఫీ,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వెల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

8ఫోన్ల రికవరీ, బాధితులకు అప్పగింత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పోగొట్టుకున్న 8 సెల్ ఫోన్ లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు నిజామాబాద్ డిసిపి అడ్మిన్ బస్వా రెడ్డి సోమవారం తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బాధితులకు అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి అందించారు. సీఈఐఆర్ ఆపరేటర్ సుష్మను డిసిపి అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం డిసెంబర్ 10, 2024 www.navatelangana.com

బయోలజికల్ సైన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పరీక్షలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మహేష్ మొదటి స్థానం సాధించగా, మండలంలోని పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భాను ప్రసాద్ గౌడ్ రెండవ స్థానం సాధించారు. ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచగా వారికి ఎంఈఓ రాజగంగారెడ్డి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలను అందజేస్తున్న దృశ్యం

ఆవాస పాఠశాల ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్వాయి గ్రామ పరిసర ప్రాంతంలో గల ఇటుక బట్టీల కార్మికుల పిల్లలు పాఠశాలకు వెళ్లడం లేదని, చదువు అందటం లేదని.. సిఆర్‌పి మహమ్మద్ మండల, జిల్లాస్థాయి అధికారులకు నివేదిక ఇవ్వగా, అధికారులు స్పందించి సోమవారం ఆవాస ప్రాంత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ప్రారంభించారు. పాఠశాలలో పదిమంది విద్యార్థులు చేరారని, పాఠశాలను కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కోటేశ్వరులు సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి వేణు శర్మ, మండల విద్యాశాఖ అధికారి ఆనంద్‌రావు, ఉపాధ్యాయులు సతీష్, సిఆర్పి మహమ్మద్, వివి టీచర్ స్వప్న, ఇటుకబట్టి యజమాని గోవింద్ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

తెలంగాణ ప్రదాత.. సోనియాగాంధీ

• ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ అని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పలు చోట్ల పండ్లు పంపిణీ చేశారు.

పిట్లం : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్ : తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం గుర్తుంచుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ త్యాగం వల్ల ప్రత్యేక తెలంగాణ ప్రకటించిన రోజు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ రాములు, జి.సాయిరెడ్డి, జావీద్ ఉద్దీన్, ధనుంజయ్, సాయిబాబాగౌడ్, ఎంఎల్ రాజు, ఇందిరా దేవి, సగ్గు వెంకటి, డైరెక్టర్ గుడ్ నైట్ శ్రీనివాస్, హైమద్ చౌదరి, బి.రవి, ఆసాని అనిల్, యువజన నాయకులు కార్తీక్ యాదవ్, గైని కిరణ్, సాయగౌడ్, అశోక్, ఎల్.కృష్ణ, సల్మాన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు రోజు వేడుకలను సాలూర మండల కేంద్రంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, సీనియర్ నాయకులు రమేష్, నాగరాజు, వాహిద్, లక్ష్మణ్, శివ భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ని : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా వర్ని మండలంలోని కూనిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. చందూర్ మండల కేంద్రంలో ప్యాక్స్ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. పాత వర్నిలో గంగప్ప స్వీట్లు పంపిణీ చేశారు. జాకోరాలో కిసాన్ ఖేత్ నియోజకవర్గం నాయకులు శనిగరం కిసాన్ రైతుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ తల్లి అని, ఆమె కృషితోనే తెలంగాణ రాష్టం ఏర్పడిందని తెలిపారు. ఆమె నిండు నూరేళ్ల ఆరోగ్యవంతులుగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీని దేశంలో మరింత బలపడేలా చూస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, రాజారెడ్డి, గుర్ల మల్లయ్య, తూర్పు కృష్ణరెడ్డి, సాయిలు, వెంకటేశ్వర్ రావు, జైరాం, కొక్కొండు, లక్ష్మపూర్ సంజీవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పిట్లం : జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


వర్నిలో..

తాడ్వాయి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం మండల అధ్యక్షురాలు ఎండి గేబలం భాయ్ కేక్ కట్ చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జంగం మమత, కార్య దర్శి లక్ష్మి బాయ్, జ్యోతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షులు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని జీవధాన్ వృద్ధాశ్రమం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల తాజా మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, మండల సమన్వయ కమిటీ కన్వీనర్ వంజరి ఎల్లమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోల్‌సింగ్, లక్ష్మీనారాయణ, గోపాల్, కాంగ్రెస్ మండల నాయకులు రామ్‌రెడ్డి, అశోక్, ప్రసాద్ గౌడ్, రాజు, నగేష్, ఏదుల్ శ్రీనివాస్, రవి, కిరణ్, కాసిం భాస్కర్ గౌడ్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రబోయిన స్వామి, నర్సారెడ్డి, రామస్వామి గౌడ్, సీతారాం మధు, తాటిపల్లి శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి, సిద్ధారెడ్డి, నల్లపు శ్రీనివాస్, సీతారాం ప్రసాద్, రాజు, రాజేందర్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మ దిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ దేశాయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఏనుగు రవీందర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.

రామారెడ్డి : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి నిర్వహించారు. జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్సు ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, నామాల రవి, బిపేట నరసింహులు, రంజిత్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు స్వామి, రామ్‌పటేల్, మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, కొండ గంగాధర్, రమేష్ పట్వాల్వార్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమంతు యాదవ్, మనోహర్ దేశాయ్, హను మంతరావు దేశాయ్, అమూల్, సంతోష్ మేస్త్రి, దిగంబర్, రచ్చ కుశాల్, బాలు యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు సంజీవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీర్ శ్యామ్‌రావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణచారి, గైన శివాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు రామచంద్రం, యూత్ నాయకులు గుట్టకాడి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయవ్వ, మహిళ నాయకురాలు బాలంబాయ్, ఏడీ నరసారెడ్డి, ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రారెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శ్రీరామ్‌గౌడ్ కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, షాహిద్ పాషా, సురేందర్ గౌడ్, గోపాల్, గణేష్ , అహ్మద్, కలీం సుధాకర్, హనుమాన్లు, మసూద్, ప్రభుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నగేష్ ఉన్నారు.


తాడ్వాయిలో..


లింగంపేట్‌లో..


గాంధారిలో..

రిటైర్డ్ ఎస్సై ఇంట్లో చోరీ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని లాడేగావ్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్సై తుకారాం ఇంట్లో దొంగలు పడి నగదును దోచుకెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. లాడెగాం గ్రామానికి చెందిన తుకారాం పంజాగుట్ట ఎస్సైగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు. కొన్నిరోజులుగా లాడేగాం స్వగ్రామంలో నివాసం ఉంటున్నారు. శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు రూ.3000 నగదును డబ్బు దోచుకెళ్లారు. ఈ విషయం జుక్కల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజావాణికి ఫిర్యాదులు నిల్

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ రహీముద్దీన్ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారి నర్సింలు, విద్యాశాఖ అధికారి రామస్వామి, పశువైద్యాధికారి రమేష్, ఐకెపి ఐసిడిఎస్ ట్రాన్స్‌కో ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-రెంజల్

గ్రామీణ ప్రాంతాలలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయాలని కోరుతూ హైదరాబాద్‌లో జరిగే ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా తాజా మాజీ సర్పంచ్‌లను రెంజల్ ఎస్ఐ సాయన్న అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఉదయమే సాటాపూర్ తాజా మాజీ సర్పంచ్ వికార్‌పాషా, నీలా గ్రామ సర్పంచ్ భర్త గౌరాజీ లలిత రాఘవేందర్‌ను అదుపులోకి తీసుకొని వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేట గ్రామానికి చెందిన బింగి నర్సయ్య అనారోగ్యంతో గత నెలలో మృతి చెందగా బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని తెలుసుకొని గ్రామానికి చెందిన రైజింగ్ స్టార్ యూత్ 50 కేజీల బియ్యాన్ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ప్రజల తరపున సీఎంకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి (లింగంపేట్)

ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు సోమవారం అసెంబ్లీలో అభినందనలు తెలిపారు. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసినందుకుగానూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు.

విద్యార్థులకు కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధర్యంలో భోజన ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ద్వారా పాల్వంచ మండలం సింగరాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు 110 మందికి మధ్యాహ్న భోజన ప్లేట్లను వితరణ చేసినట్లు క్లబ్ అధ్యక్షులు పి.రాజనర్సింహ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని, సామాజిక సేవే పరమావధిగా కృషి చేస్తుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత వ్యక్తిత్వ విలువలు పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాత సామాజిక సేవలు అందించడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎస్.కృష్ణహరి, రొటేరియన్స్ ప్లేట్ల దాత సిహెచ్.కాశీనాథరావు, కె.కాశీనాథం, కె.భాస్కర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సత్యప్రసాద్, గ్రామస్తులు బాలకిషన్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ ఆటల పోటీలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడలను ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపుతారని తెలిపారు. ఈ ఆట పోటీలు మూడు రోజులు ఉంటాయని పేర్కొన్నారు.

ప్రణాళికతో ఉన్నత లక్ష్యాలను ఛేదించాలి

జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ జి.రమణ

నవతెలంగాణ-గాంధారి

విద్యార్థులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ జి.రమణ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గాంధారిలో మానసిక ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ గంగారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానసిక వైద్యాధికారి జి.రమణ, జిల్లా సోషల్ వర్కర్ డాక్టర్ వి.రాహుల్ కుమార్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మానసిక వైద్యాధికారి జి.రమణ మాట్లాడుతూ విద్యార్థులకు టీనేజీలో వచ్చే ఇబ్బందులను తెలియపరుస్తూ ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్, చైల్డ్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖల సమన్వయంతో ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా యువత అందులోనూ ఇంటర్మీడి యట్ చదువుకునే విద్యార్థులు పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని, ఫెయిల్ అవుతున్నామని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణాలను వివరించారు. టీనేజీలో విద్యార్థులు ఆకర్షణకు లోనవడం, మత్తుకు బానిసవ్వడం, మొబైల్ వినియోగానికి బానిసవ్వడం అవరోధాలుగా తేలిందన్నారు. పరీక్షా కాలంలో ఇటువంటి అవరోధాలను అధిగమించడానికి విద్యార్థులు పక్కా ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఈ వయసులో కేవలం చదువుకు మాత్రమే అవకాశం ఇవ్వాలని తెలిపారు. అలాగే మంచి చదువుతో బయటకు వెళ్ళినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ప్రతి ఒక్క విద్యార్థి తమ లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానసిక సమస్యలకు గాను ఉచిత టోల్ ఫ్రీ 14416ను ఏర్పాటు చేశారని వాటిని వినియోగించుకొని తమ సమస్యలకు కౌన్సె లింగ్ సదుపాయం సైతం తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ వి.రాహుల్ కుమార్, అధ్యాపకులు శ్రీధర్, విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, వెంకటస్వామి, లక్ష్మణ్, రమేష్, సరిత, స్వప్న, రాజగోపాల్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని కాకతీయనగర్, రాజీవ్‌నగర్‌లో 14 వార్డులో అంగన్వాడీ కేంద్రాల్లో గల చిన్నారులకు రెండు రకాల దుస్తులను మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చిన్నారులకు నాలుగు వేర్వేరు రంగుల్లో దుస్తులను రూపొందించి, ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున అందించే కార్యక్రమం ఏర్పాటు చేశారని, అందులో భాగంగా ఇప్పటికే వీటి డిజైన్లను ప్రభుత్వ అధికారులు నిర్ధారించి వాటి నమూనాలను అన్ని జిల్లాలకు పంపారని ఆమె అన్నారు. ప్రస్తుతానికి జిల్లాల వారీగా వస్త్రాన్ని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందించే దుస్తులు కుట్టడాన్ని పొదుపు సంఘాల మహిళలకే వీటి బాధ్యతలను అప్పగించారని తెలిపారు. కార్యక్రమంలో కామారెడ్డి ఇంచార్జ్ సిడిపిఓ రోష్మ, సూపర్వైజర్ కవిత, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చి సోమవారం తెలంగాణ సచివాలయం ముందు నూతన విగ్రహ ఏర్పాటుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబొద్దిన్‌ల ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసినట్టు తెలిపారు. ఈ నిరసనలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, రామారెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు భూంరెడ్డి, కౌన్సిలర్లు నజీరోద్దీన్, గెరిగంటి లక్ష్మీనారాయణ, కృష్ణాజీరావు, కాసర్ల స్వామి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు భాను ప్రసాద్, జాగృతి జిల్లా అధ్యక్షులు అనంత రాములు, సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్, మల్లేష్ యాదవ్, సంగి మోహన్, కృష్ణయాదవ్, జెర్సీ నర్సింలు, మాజీద్, నర్సింలు, వేంకటి, రాములు, పిట్ల రాము, రాజు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

• మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ

నవతెలంగాణ-కామారెడ్డి

క్రీడల్లో గెలుపోటములు సహజమని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ నిర్వహించారు. క్రికెట్ లీగ్ గెలుపొందిన వారికి గడ్డం ఇందుప్రియా బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. క్రికెట్ లీగ్‌లో మొదటి విన్నర్‌గా గెలుపొందిన వారు వాటర్ సెక్షన్ టీంకు శుభాకాంక్షలు తెలియజేశారు. రన్నరఫ్‌గా నిలిచిన శానిటేషన్ టీంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరిగే శబరిమాత 54 ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని స్వగృహానికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంబీర్ శ్యామ్‌రావు, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ రావు, ఎంపీటీసీ డి.జలంధర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మెట్టు రామచంద్రం తదితరులున్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NIZAMABAD
Dispute No. 255/2024

BETWEEN:-
M/s. Shriram chits India Pvt Ltd., Nizamabad-1 Branch, Rep by its: Asst Manager A. Srinivas S/o Swamy
..DISPUTANT.
VERSUS
Chandhari Santhosh & Others
.....OPPONENTS

To,
Opp No 2. Molige Shailendra S/o.Pathaiah Occ: Doctor (MBBS) M/s. Govt Hospital Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and summon/notice sent on your address are unserved. Whereas the dispute is posted for your appearance on **18/12/2024 at 10.30 A.M.** You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// BY order of the Dy. Registrar of Chits //

Sd/-
Deputy Registrar of chits Nizamabad.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NIZAMABAD
Dispute No. 256/2024

BETWEEN:-
M/s. Shriram chits India Pvt Ltd.. Nizamabad-1 Branch. Rep by its: Asst Manager A. Srinivas S/o Swamy
... DISPUTANT
VERSUS
Mandaloju Muralidhar & Others
...OPPONENTS

To
Opp no. 1. Mandaloju Muralidhar S/o. Narsimloo Oc: Business M/s: Sri Swathi Jewelers Kumargally, Nizamabad. R/o H.No.3-3-581/1, Sai nagar, Near Vishwa Vikas School, Nizamabad.
Opp No.5. Anthannagari Mohan Raj S/o Nagabhushanam Occ. Business Ms. Sri Sat Jewellers, Kumargally, Nizamabad. R/o: H.No: 3-2-26, Jandagally, Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and summon/notice sent on your address are unserved. Whereas the dispute is posted for your appearance on **18/12/2024 at 10.30 A.M.** You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// BY order of the Dy. Registrar of Chits //

Sd/-
Deputy Registrar of chits Nizamabad.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NIZAMABAD
Dispute No. 254/2024

BLTWEEN:-
M/s. Shriram chits India Pvt Ltd., Nizamabad-1 Branch, Rep by its: Asst Manager A. Srinivas S/o Swamy
... DISPUTANT
VERSUS
M. Swaroopa Rani & Others
...OPPONENTS

To
Opp No.2. B Lalitha W/o. Ramesh Rathod Occ: Staff Nurse O/o: The Govt General Hospital, Nizamabad. R/o: H.No: 5-46/2, Malkapur, Nizamabad.
Opp No.3. Enduri Geetha Rani W/o Rajender Occ: Pharmacist Grade-II O/o. The Govt General Hospital, Nizamabad. R/o HNO: 10-14-2116/6, Ayodhya Nagar, Nizamabad.
Opp No.4. K Bhargav S/o Satya Narayana Rao Occ: Senior Asst O/o. The Govt General Hospital, Nizamabad. R/o HNO: 10-9-315, Sai nagar, Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and summon/notice sent on your address are unserved. Whereas the dispute is posted for your appearance on **18/12/2024 at 10.30 A.M.** You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits. Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// BY order of the Dy. Registrar of Chits //

Sd/-
Deputy Registrar of chits Nizamabad.